News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :205 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 31, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష



- ఆ ఒక్క చోట మాత్రం పోస్ట్ పోన్
- రాజస్థాన్‌లో పరీక్షకు విద్యుత్ అంతరాయం
- సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరు
- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించిన పరీక్ష
- 2 కేంద్రాల్లో నిలిచిన పరీక్ష- అభ్యర్థుల ఆందోళన



## భారత్- ఉజ్బెకిస్థాన్ ట్రేడ్ డీల్

- యురేనియం సరఫరా, యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు
- 5 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యం!
- భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం
- 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యం
- భారత్‌కు యురేనియం సరఫరా, ఉజ్బెకిస్థాన్‌లో యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు

# మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్



- అసెంబ్లీ మొదలయ్యేలోపు మార్పులు చేర్పులు!
- రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు
- మంత్రుల శాఖలను మార్చే పనిలో సీఎం, పీసీసీ వర్గాలు
- సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్ వర్గాలు
- ప్రస్తుత కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని ప్రచారం
- స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను మంత్రి మండలిలోకి తీసుకునేట్లు అయితే స్పీకర్ కుర్చీ ఖాళీ కానుంది
- ఆ స్థానాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు అప్పగించే అవకాశం

హైదరాబాద్

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైందా? అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యేలోపే మంత్రి మండలి విస్తరణ, ప్రక్షాళనకు సీఎం సిద్ధమవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గడిచిన నాలుగైదు రోజులుగా రేవంత్ రెడ్డి తన జట్టులో మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలు, సామాజిక సమీకరణాలను ఇందుకు ప్రాతిపదికగా తీసుకుంటున్నట్లు సమాచారం. రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. వారం, పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ నడుస్తోంది. మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకునే విషయంలో కొనసాగుతున్న జాప్యం, సీడబ్ల్యూసీ సమావేశం సమయంలో సీఎం రేవంత్ రెడ్డి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా భేటీ కావడం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. వివరాలు 2లో..

## సహాయక చర్యలు ముమ్మరం

- నేపాల్ ఆకస్మిక వరదలు
- రంగంలోకి దిగిన భారత రెస్క్యూ బృందాలు
- 788కు చేరిన మృతులు.. మొత్తంగా 2,500 మందికి పైగా గల్లంతు
- కొనసాగుతున్న సహాయక చర్యలు





## డ్రగ్స్ రహిత దేశమే లక్ష్యం

- దేశ యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి దూసుకుపోతున్నాయ్
- పీఎం స్వనిధి లబ్దిదారుల్లో 46 శాతం మంది మహిళలే ఉన్నారు
- దేశ యువతులు కలలు భూమిని దాటి స్పేస్‌లోకి దూసుకెళ్తున్నాయి
- విదేశాల్లోనూ త్రివర్ణపతాకం రెపరెపలాడింది
- మన్ కీ బాత్ ప్రసంగంలో మోదీ వెల్లడి



# తెలంగాణలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి



- వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు వెల్లడి
- ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు
- ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు

హైదరాబాద్

రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను చేపట్టారు. ఈ అభివృద్ధి పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.27 కోట్లతో వివరాలు 2లో..



## రాజ్యాంగ నిర్మాతలు ఆశించింది అదే!

- ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించకపోవడం విచారకరం
- సుప్రీంకోర్టులో జడ్జీల నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ కీలక వ్యాఖ్యలు
- ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని సూచన

# ఇక క్రాస్ వాల్యుయేషన్!

- 1 నుంచి 10వ తరగతి పరీక్షల మూల్యాంకనంలో కీలక మార్పులు..
- రాష్ట్ర తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షల మూల్యాంకన విధానంలో కీలక మార్పు
- జవాబు పత్రాలను ఇకపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కాకుండా ఇతర స్కూళ్ల టీచర్లతో క్రాస్ వాల్యుయేషన్ చేయించనున్నారు..
- మండల కేంద్రాల్లో ప్రత్యేక వాల్యుయేషన్ సెంటర్లు

హైదరాబాద్

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత కచ్చితంగా అంచనా వేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల మూల్యాంకనంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు విద్యార్థుల ప్రతిభను నిష్పక్షపాతంగా అంచనా వేయడమే లక్ష్యంగా కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి విద్యార్థుల -1, -2 పరీక్షల జవాబు పత్రాలతో పాటు వివరాలు 2లో..

## రష్యా ఆయిల్ రిఫైనరీపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

- పనులు తిరిగి ప్రారంభం అవ్వాల్సి ఉండగానే అటాక్?!
- గతంలో ఇదే కర్మాగారాన్ని కీవ్ తీవ్రంగా దెబ్బతీయడంతో తిరిగి పునరుద్ధరించిన రష్యా
- కీవ్‌పై రష్యా దాడి చేయడంతో పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన గిడ్డంగిలో అగ్నిప్రమాదం
- ఇప్పటివరకు 38మంది మృతి



# ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష

నీట్ పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు వైద్య ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) సంస్థ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించారు. అయితే, రాజస్థాన్‌లోని జైపుర్‌లో 2 పరీక్ష కేంద్రాల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు.

విద్యుత్ అంతరాయంతో పరీక్షలు సజావుగా జరగలేదని, తిరిగి సెప్టెంబర్ 5న పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 గంటలకు రీ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నాయి. పరీక్షా కేంద్రం, సవరించిన అడ్మిట్ కార్డులతో సహా తదుపరి వివరాలు విడిగా తెలియజేస్తామని ప్రకటించాయి. రీ షెడ్యూల్ చేసిన పరీక్ష కేంద్రాల్లో దాదాపు 300 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. తమిళనాడు, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు నగరాల్లోని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉన్నత వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు. సాంకేతిక సమస్యల కారణంగా పరీక్షకు అంతరాయం కలిగిందని ఆరోపిస్తూ, సీతాపురలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. "నేను పరీక్ష రాయడానికి ఇక్కడికి వచ్చాను. పరీక్ష మొదలవ్వకముందే సిస్టమ్ పదేపదే ఆగిపోతూ వచ్చింది. రెండు నిమిషాలు పనిచేసి, ఆ తర్వాత ఆగిపోయింది. ఇలా కనీసం 20 సార్లు జరిగింది. కొద్ది సేపటికి పనిచేస్తుందేమోనని అనుకున్నాం. కానీ అది పనిచేయలేదు" అని విష్ణు శర్మ అనే అభ్యర్థి ఆందోళన వ్యక్తం చేశారు. తమ వద్ద భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నప్పుడు, దేశంలోనే అతిపెద్ద పరీక్షల్లో ఒకటైన దీనికి సరైన సదుపాయాలను కల్పించలేరా? అని అభ్యర్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి బాధ్యత వహించడానికి ఎవరూ సిద్ధంగా లేరని, పరీక్షను కేవలం తమ కేంద్రంలోనే మళ్లీ నిర్వహించడం



సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిని రద్దు చేసి దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్? చేశారు.

**'విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం'**

మరోవైపు, ఈ ఘటనపై పోలీసు అధికారి లలిత్ శర్మ స్పందించారు. "సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడం వల్లే పరీక్ష సజావుగా సాగలేదని తెలుస్తోంది. కొందరి కంప్యూటర్లు పనిచేయగా మరికొందరివి పనిచేయకపోవడంతో పరీక్షకు అంతరాయం కలిగింది. పరీక్ష నిర్వహణ తీరుపై విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం వారితో చర్చిస్తూ, నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయం గురించి పరీక్ష నిర్వహణ సంస్థతో ఉన్నతాధికార స్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నాయి" అని తెలిపారు.

**నీట్ యూజీ పేపర్‌లీక్ వివాదం**

ఇదిలా ఉండగా, 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) మే 3న పెన్-అండ్-పేపర్ విధానంలో నిర్వహించిన నీట్ యూజీ 2026, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేశారు. అనంతరం, జూన్ 21న రీ టెస్ట్ నిర్వహించారు. అయితే పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, ఫలితంగా కొంత మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీ నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చింది. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించారు. పరీక్షలో సంస్కరణలు తీసుకొస్తామని ప్రభుత్వం పేర్కొంది. పేపర్‌లీక్‌లో బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చింది.

# ఇక క్రాస్ వాల్యుయేషన్ !

-మొదటిపేజీ తరువాయి

10వ తరగతి సాా-1 పరీక్షల జవాబు పత్రాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయరు. వాటి స్థానంలో ఇతర పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయించనున్నారు. ఈ విధానాన్ని క్రాస్ వాల్యుయేషన్‌గా పిలుస్తారు. దీనివల్ల విద్యా ర్థుల జవాబు పత్రాల మూల్యాంకనంలో పక్షపాతం లేకుండా మరింత పారదర్శకత తీసుకురావచ్చని విద్యాశాఖ భావిస్తోంది.

**మండల కేంద్రాల్లో ప్రత్యేక వాల్యుయేషన్ సెంటర్లు**

క్రాస్ వాల్యుయేషన్‌ను సమర్థంగా నిర్వహించేందుకు ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక వాల్యుయేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. ఈ కేంద్రాలు మండల విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ లో పనిచేయనున్నాయి. ఇతర పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను ఈ కేంద్రాలకు కేటాయించి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను నిర్వహించనున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సరిగ్గా గుర్తించేందుకు పరీక్షల ఫలితాలు కీలకం. అయితే అదే పాఠశాల ఉపాధ్యాయులు తమ విద్యార్థుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం వల్ల కొన్నిసార్లు మార్కుల విషయంలో తేడాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయించడం ద్వారా విద్యార్థుల అసలైన విద్యా సామర్థ్యాలను మరింత నిష్పక్షపాతంగా అంచనా వేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.



**పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యం**

కొత్త విధానం ద్వారా పరీక్షల మూల్యాంకన ప్రక్రియలో పారదర్శకత పెరగడంతో పాటు ఉపాధ్యాయుల్లో జవాబు దారీతనం కూడా పెరుగుతుందని విద్యాశాఖ పేర్కొంది. అలాగే విద్యార్థుల బలాలు, బలహీనతలను గుర్తించి అవసరమైన చోట అదనపు బోధన, రెమెడియల్ కార్యక్రమాలను చేపట్టేందుకు ఈ మూల్యాంకన ఫలితాలు ఉపయోగపడనున్నాయి. మొత్తంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు పరీక్షల మూల్యాంకనాన్ని మరింత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మార్చే దిశగా ఈ క్రాస్ వాల్యుయేషన్ విధానం కీలక అడుగుగా నిలవనుంది.

## రేకుల షెడ్లకు రూ.కోట్ల ధాన్యం కేటాయింపు - అధికారులు, అక్రమార్కులు చేతులు కలిపి ప్రభుత్వాదాయానికి గండి!

రాష్ట్రంలో రైస్ మిల్లర్ల నుంచి రూ.వేల కోట్ల విలువైన ధాన్యం, సీఎంఆర్ బకాయిల వసూళ్ల వ్యవహారం కీలక మలుపులు తిరుగుతోంది. 5 వారాల నుంచి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సోదాలు నిర్వహిస్తూ దర్యాప్తు ముమ్మరం చేస్తోంది. పౌర సరఫరాల శాఖ ఫిర్యాదులతో ఎగవేతకు పాల్పడిన మిల్లర్లపై పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారు. తాజాగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ రంగంలోకి దిగింది. నిజామాబాద్ జిల్లాలో మిల్లులకు సంబంధించి విచారణ ప్రారంభించగా, తాజాగా వనపర్తి జిల్లాకు చెందిన 3 రైస్‌మిల్లుల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**రూ.12 కోట్లు చెల్లించాలని ఫిర్యాదు**

పెద్దపల్లి జిల్లా మంథనిలోని పవనసుత రైస్ మిల్లుకు పౌర సరఫరాల శాఖ అధికారులు 5,798 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించారు. కేటాయించిన ధాన్యాన్ని మరాడించి, బియ్యంగా ఇవ్వలేదని పౌర సరఫరాల శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు 2 రోజుల కిందట పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. ఈ మిల్లుకు 5,789 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగిస్తే, 3,900 మెట్రిక్ టన్నుల బియ్యం రావాలి. కానీ 1,069 మెట్రిక్ టన్నుల బియ్యమే వచ్చింది. బకాయి, జరిమానా కలిపి రూ.12 కోట్లు చెల్లించాలని పౌర సరఫరాల శాఖ అధికారులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 10 లారీల ధాన్యం నిల్వ ఉంచే సామర్థ్యం లేని ఈ చిన్న మిల్లుకు అధికారులు వందల లారీల ధాన్యాన్ని ఏ ప్రాతిపదికన కేటాయించారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. అధికారుల మిలాఖత్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**సీఎంఆర్ బకాయిలపై సర్కార్ నజర్**

మంథని మండలంలోని ఓ రైస్ మిల్లు యజమాని రూ.10 కోట్ల సీఎంఆర్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆ మిల్లును డిఫాల్టర్?గా ప్రకటించింది. దీంతో ఆయన పవనసుత మిల్లును లీజుకు తీసుకుని ఆ మిల్లు పేరిట ధాన్యం కేటాయింపజేసుకుని ఆ ధాన్యాన్ని పాత మిల్లుకు తరలించి బియ్యంగా మార్చారని తెలుస్తోంది. కానీ ఆ బియ్యాన్ని కూడా ప్రభుత్వానికి అప్పగించలేదు. ఈ వ్యవహారంలో బడా రైస్ మిల్లు యజమాని సహా అధికారుల హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని అక్రమాలకు పాల్పడినా డిఫాల్డర్ అయిన మిల్లు యజమానిని పక్కన పెట్టి, సహ భాగస్వామిపై మాత్రమే పోలీసులు ఫిర్యాదు చేయడంపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. రూ.3,983 కోట్లు చెల్లించాలి : ఇలా పౌర సరఫరాల శాఖ చేపట్టిన విజిలెన్స్ తనిఖీల్లో రైస్ మిల్లర్ల అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. చాలా మంది మిల్లర్ల దగ్గర ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యం లేదు. సీఎంఆర్?గా ఇవాల్సిన బియ్యం ఇవ్వలేదు. తనిఖీలకు వెళు తున్న అధికారులకు డబ్బులు చెల్లిస్తామని, అది కూడా వెంటనే కాకుండా సమయం కావాలని పలువురు మిల్లర్లు కోరుతున్నారు. 2022-23 రబీ సీజన్‌కు సంబంధించి వేలం ధాన్యం డబ్బులు మిల్లర్లు రూ.3,983 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు వసూలైంది దాదాపు రూ.1,000 కోట్లే. మిగతా రూ.2,983 కోట్లు ఎటు వెళ్లాయో అన్నది కీలకంగా మారింది. డబ్బు పెట్టుబడుల రూపంలోకి మారిందా? ఎవరి పేరుతో పెట్టుబడులున్నాయి? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రూ.కోట్ల అక్రమాలపై ఈడీ దర్యాప్తు : 2018 నుంచి అన్ని సీజన్లకు సంబంధించి అత్యధిక బకాయిలు ఉన్న టాప్-20 మిల్లర్ల జాబితాను పౌర సరఫరాలు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు రూపొందించాయి. ఇవే వివరాలు ఈడీకి చేరినట్లు తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో మాజీ ప్రజాప్రతినిధికి సంబంధించినవిగా భావిస్తున్న మిల్లుల్లో జరిగిన రూ.కోట్ల అక్రమాలపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. వనపర్తి, సూర్యాపేట జిల్లాల్లో ఎక్కువ బకాయిలు ఉన్న మిల్లర్ల వ్యవహారంపైనా ఈడీ దృష్టి పెట్టి వివరాలు సేకరించినట్లు సమాచారం.

**మిల్లర్ల అక్రమ దందాపై రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్**

అత్యధిక బకాయిలున్న టాప్-20 మిల్లర్లలో అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో ఆరుగురు ఉన్నారు. నల్గొండలో నలుగురు, వనపర్తి జిల్లాలో ముగ్గురు, ఇతర జిల్లాల్లో మిగతా వాళ్లు ఉన్నారు. ఈ 20 మంది మిల్లర్ల నుంచే రూ.752.12 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. మిల్లర్ల అక్రమ దందాపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించగా, తాజాగా ఈడీ రంగప్రవేశం సంచలనంగా మారుతోంది. మిల్లర్ల అక్రమాల తీవ్రతను పౌర సరఫరాల శాఖ వివరిస్తూ పోలీస్? శాఖ ద్వారా పీడీ యాక్టుతో జైలుకు పంపిస్తోంది. కొందరు మిల్లర్లు రూ.కోట్ల బకాయిలు చెల్లించకుండా జైలుకు వెళ్లడానికి సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి పౌర సరఫరాల శాఖ ఆర్?ఆర్? యాక్టును ప్రయోగిస్తోంది. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే ఐదుగురు మిల్లర్లకు ఆర్?ఆర్ యాక్టు కింద నోటీసులు జారీ చేసింది. రెండు మిల్లులు కేసముద్రం, మిగతావి కురవి, ఎల్లంపేట, అప్పరాజుపల్లె కేంద్రంగా వ్యాపారం చేస్తున్నాయి. వీరి నుంచి రూ.55 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయి. అధికారులు, అక్రమార్కులు చేతులు కలిపి ప్రభుత్వాదాయానికి గండి కొట్టినట్లుగా తెలుస్తోంది. దీనిపై సమగ్ర విచారణ సాగితే అసలు సూత్రధారులు ఎవరో బయటపడే అవకాశం ఉంది.

## మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

-మొదటిపేజీ తరువాయి

నాలుగైదు రోజులుగా సీఎం కసరత్తు చేస్తుండడం లాంటి తాజా రాజకీయ పరిణామాలను చూస్తే మంత్రివర్గ విస్తరణతో పాటు ప్రక్షాళన ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత మంత్రుల శాఖల్లోనూ పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. దాదాపు మంత్రుల అందరి శాఖలను మార్చే పనిలో సీఎం ఉన్నట్లు పీసీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 80 శాతానికి పైగా పూర్తయిన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించేందుకు కొందరు మంత్రులు అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్టు తెలుస్తోంది.

**అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఉత్కంఠ**

ప్రస్తుత కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా అనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం మంత్రివర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉండగా, ఒకరిద్దరు మంత్రులను తప్పిస్తే మరో రెండు స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. దీంతో మొత్తం మూడు నుంచి నాలుగు బెర్తులు అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా, సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ కొత్త వారికి అవకాశం కల్పించే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలుస్తోంది.

**ఈ జిల్లాల వారికి ఈసారి అవకాశం**

ప్రస్తుతం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఈసారి అవకాశం కల్పించే విషయం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ గడ్డం ప్రసాద్ మంత్రి పదవిపై ఆసక్తి చూపుతుండడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో కేబినెట్‌లోకి తీసుకుని, స్పీకర్ పదవిని మరో నేతకు అప్పగిస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా సీఎం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఏఐసీసీ స్థాయిలో రాజగోపాల్ రెడ్డి పేరు ప్రతిపాదనకు వస్తే సమీకరణాలు మారే అవకాశం ఉందంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఎన్నికలకు వెళతామని సీఎం పదే పదే చెబుతున్నారు. దీంతో ఆయనకు మంత్రి మండలిలో స్థానం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ పేరును పరిశీలించే అవకాశం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది.

**గవర్నర్ కోటాలో 3 స్థానాలు ఖాళీ**

ఈ ఏడాది నవంబర్ గవర్నర్ కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఈరవత్రి అనిల్‌ను ముందుగానే కేబినెట్‌లోకి తీసుకుని, ఆ తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించే అంశాన్ని కూడా సీఎం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతల్లో చర్చ నడుస్తోంది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను మంత్రి మండలిలోకి తీసుకునేట్లు అయితే స్పీకర్ కుర్చీ ఖాళీ కానుంది. ఆ స్థానాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. అంటే కేబినెట్ విస్తరణతో పాటు స్పీకర్ మార్పు, మంత్రుల శాఖల మార్పు, ఒకరిద్దరు మంత్రుల తొలగింపు, కొత్త వారికి అవకాశం ఇలా భారీ స్థాయిలో మార్పులు చేర్పులకు సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు.

**ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం**

చేవెళ్లలో హైదరాబాద్ బీజాపూర్ రహదారి రోడ్డు పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రోడ్డు పనుల్లో ఆలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు వంకర టింకర్లు ఉండడంతో భూసేకరణ సమయంలో పరిశీలించలేదా అని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా హెచ్చుగా ఉండటంతో ఒకవైపు సర్వీస్ రావడం, మరోవైపు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తడబడడంతో హైదరాబాద్ బీజాపూర్ రోజువారి పనుల విషయంలో సమీక్షా సమావేశం నిర్వహించి రైతులు, స్థానికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మనీషా అనంత్ రెడ్డి, శైలజా రెడ్డి తదితరులు ఉన్నారు.

## కవిత హరీష్ ను ఎందుకు టార్గెట్ అయ్యారు...

**హైదరాబాద్** : బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ రక్షణ సేన అనే సరికొత్త వేదికను ఏర్పాటు చేసినప్పటి నుంచి కల్వకుంట్ల కవిత తన ప్రధాన రాజకీయ అస్త్రాన్ని హరీష్ రావు వైపే గురిపెట్టారు. సాధారణంగా ప్రతిపక్షాలు , పొలిటికల్ శత్రువులపై చేసే విమర్శలకు భిన్నంగా.. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడానికి హరీష్ రావే కారణమని, ఆయన క్షుద్రపూజలు చేయిస్తున్నారంటూ ఆమె చేసిన సంచలన ఆరోపణలు రాజకీయ సరిహద్దులను దాటేశాయి. చాలా కాలం కలసి పని చేసిన, పైగా సమీప బంధువు అయిన మాజీ మంత్రిపై కవిత ఇంతటి తీవ్రమైన పొలిటికల్ ఎటాక్‌కు దిగడం వెనుక ఒక సుదీర్ఘ రాజకీయ వ్యూహం దాగి ఉందని భావిస్తున్నారు. కవిత ప్రధాన లక్ష్యం?బీఆర్ఎస్ గులాబీ శ్రేణుల్లోను, కేసీఆర్ కుటుంబంలోనూ హరీష్ రావుపై కోలుకోలేని స్థాయిలో అపనమ్మకాన్ని పెంచడమే. కవిత అరెస్టు కావడం, ఆ తర్వాత పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడం, చివరికి కేసీఆర్ ఆమెను పక్కన పెట్టేలా జరిగిన పరిణామాల వెనుక హరీష్ రావే సూత్రధారి అనే బలమైన నమ్మకం ఆమెలో ఉంది. అందుకే హరీష్‌ను పార్టీలో ఒంటరిని చేసి, ఆయన బిఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లేలా వాతావరణం సృష్టించాలని అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. కవిత వ్యూహం కేవలం వ్యక్తిగత కోపం కాదు. బీఆర్ఎస్ క్యాడర్ , కేసీఆర్ ఆత్మీయుల దృష్టిలో హరీష్‌ను విశ్వాసఘాతకుడిగా ముద్ర వేయడం ద్వారా, పార్టీపై హరీష్ పట్టును సడలించాలనేది ఆమె వేసిన పక్కా ప్లాన్ అనుకోవచ్చు. టీఆర్ఎస్‌లో కేసీఆర్ తర్వాత క్షేత్రస్థాయిలో, క్యాడర్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన నేత హరీష్ రావు. ఒకవేళ హరీష్ పార్టీ నుంచి నిష్క్రమిస్తే.. పార్టీపై, గులాబీ కేడర్‌పై కేసీఆర్ కుటుంబం ఆధిపత్యం తిరుగులేనిదిగా మారుతుంది. అయితే ఇప్పుడు కేసీఆర్ కుటుంబానికి కవిత దూరమయ్యారు. కేటీఆర్ దే ఆధిపత్యం అవుతుంది. అయితే కేటీఆర్ వద్ద అసలు నాయకత్వ లక్షణాల్లేవని కవిత అంటున్నారు. హరీష్ రావు గనక బీఆర్ఎస్ నుంచి బయటకు వస్తే, గులాబీ పార్టీ బలహీనపడుతుంది. అప్పుడు బీఆర్ఎస్‌లోని అసంతృప్త నేతలకు, కేడర్‌కు కవిత పార్టీ ఒక ప్రధాన ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కు ఇప్పటికీ అత్యంత ఆప్తుడిగా, నమ్మకస్తుడిగా హరీష్ ఉండటాన్ని కవిత తట్టుకోలేకపోతున్నారు. హరీష్‌ను పార్టీకి దూరం చేయగలిగితే, మళ్లీ కేసీఆర్ మనసు గెలుచుకుని, అవసరమైతే భవిష్యత్తులో బీఆర్ఎస్‌ను తన వేదికతో విలీనం చేసి రీ-ఎంట్రీ ఇవ్వవచ్చనే ఆలోచన కూడా ఆమెలో ఉండి ఉండవచ్చునని భావిస్తున్నారు. అయితే కవిత వేస్తున్న ఈ పావులు ఎంతవరకు పారుతాయనేది సందేహాస్పదమే. హరీష్ రావు దశాబ్దాలుగా గ్రౌండ్ లెవెల్ రాజకీయాలు చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించిన నాయకుడు. కవిత చేసే క్షుద్రపూజల ఆరోపణలను సామాన్య ప్రజలు లేదా తీవ్రస్థాయి గులాబీ కేడర్ ఎంతవరకు నమ్ముతారనేది ప్రశ్నార్థకం. పైగా కేటీఆర్ కూడా ప్రస్తుతానికి హరీష్‌తో కలిసే ప్రతిపక్ష పోరాటం చేస్తున్నారు. ఒకవేళ కవిత అనుకున్నట్లుగా హరీష్ రావుపై ఈ ఆరోపణలు పనిచేసి, ఆయన బీఆర్ఎస్‌కు దూరమైతే అది కవిత తెలంగాణ రక్షణ సేన కు రాజకీయంగా ఊపిరి పోస్తుందనడంలో సందేహం లేదు. కానీ, ఇది ఉమ్మడి మెదక్, వరంగల్ వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంకును భారీగా దెబ్బతీసి, కాంగ్రెస్ లేదా బీజేపీలకు మేలు చేసే ప్రమాదం కూడా ఉంది. ఏది ఏమైనా కవిత-హరీష్ మధ్య జరుగుతున్న ఈ సమరం తెలంగాణ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో మరిన్ని ఊహించని మలుపులకు దారితీయనుంది.

## ధర్మసాగర్ లో ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.



**సికే న్యూస్ ఆగస్టు 30 ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండల కేంద్రంలో నూతనంగా కొలిపాక సంతోష్ ఏర్పాటు చేసిన రిలీఫ్ ఫిజియో థెరఫీ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిజియో థెరఫీ క్లినిక్ వైద్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. క్లినిక్‌లోని వైద్య పరికరాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడతూ, మారుతున్న జీవనశైలి కారణంగా ప్రస్తుత రోజుల్లో చిన్న వయసులోనే నడుము నొప్పులు, మెడ నొప్పులు, కీళ్ల నొప్పులు , పక్షవాతం వంటి సమస్యలతో బాధపడేవారి సంఖ్య పెరుగుతోందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ధర్మసాగర్ మండల ప్రజలు, వేలేరు మండల ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఫిజియోథెరపీ వైద్యసేవలు స్థానికంగా అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ?తక్కువ ఖర్చులోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుర్రపు ప్రసాద్, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, ఉప సర్పంచ్ కొంతం కొమురమ్మ, ఎల్కుర్తి సర్పంచ్ సుధాకర్, నర్సింగరావు పల్లె సర్పంచ్, ఎల్కుర్తి ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు పెసర రమేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్లినిక్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్



**సి కె న్యూస్ గుడియత్నూర్**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆలకించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందిస్తూ, సమాజ అభివృద్ధి మరియు దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నారని తెలిపారు. ప్రధాని సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజ్వరం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం సాకారం...

- ప్రతి ఆదివారం వైభవంగా వారపు సంత..



**మల్దకల్ ఆగస్టు 30 :** జోగులంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలం బిజ్వరం గ్రామస్తుల గత 35 సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ, బిజ్వరం గ్రామంలో అత్యాధునిక వసతులతో కూడిన నూతన వారపు సంత ప్రాంగణం అందుబాటులోకి వచ్చింది. గతంలో మౌలిక సదుపాయాలు లేక, అరకొర వసతుల మధ్య ఇబ్బందులు పడుతూ సాగిన ఈ సంతను, స్థానిక నేతలు వై. శైలజ రెడ్డి మరియు శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో సర్వాంగ సుందరంగా నిర్మించారు.

స్థానిక వ్యాపారులకు, రైతులకు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలతో ఈ నూతన ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ఈ ఆధునీకీకరణతో గత కొంతకాలంగా ఇక్కడ ప్రతి ఆదివారం వారపు సంతను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

రైతులు తాము పండించిన తాజా కూరగాయలు, వ్యవసాయ ఉత్పత్తులను దళారీల ప్రమేయం లేకుండా నేరుగా అమ్ముకోవడానికి, ప్రజలకు నిత్యావసర వస్తువులు ఒకే చోట దొరకడానికి ఈ సంత వేదికగా నిలుస్తోంది. గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతున్న ఈ ప్రాంగణాన్ని నిర్మించిన వై. శైలజ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలకు గ్రామ ప్రజలు, వ్యాపారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఇచ్చోడ మండలం సాత్ నంబర్ గ్రామంలో బీఆర్ఎస్‌కు షాక్



**సీకే న్యూస్ ఇచ్చోడ**

డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

ఆదిలాబాద్: ఇచ్చోడ మండలం సాత్ నంబర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవీంద్ర నగర్ కాలనీలోని డా. నరేష్ జాదవ్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో సాత్ నంబర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం లిడీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి తమను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.

డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సాత్ నంబర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని డా. నరేష్ జాదవ్ గారు పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

వార్డ్ మెంబర్ పవార్ శివరామ్, జాదవ్ రమేష్, రాథోడ్ దుదిరామ్, రాథోడ్ దేవిదాస్, పవార్ మున్‌సింగ్, పవార్ రోహిదాస్, పవార్ శివకుమార్, జాదవ్ దిలీప్, పవార్ బలిరామ్, రాథోడ్ నిశాంత్, రాథోడ్ ధార్మిరామ్, పవార్ సునీల్, చౌహన్ రామ్‌దాస్, పవార్ శుశీల్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాత్ నంబర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



**సీకే న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్:**ఆదిలాబాద్: గుడిహత్నూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్సే కైలాష్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన స్వగృహ గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ హాజరై నూతన గృహాన్ని సందర్శించి, గృహ యజమాని పాల్సే కైలాష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, నూతన గృహప్రవేశం ప్రతి కుటుంబానికి ఎంతో ఆనందకరమైన, చిరస్మరణీయమైన సందర్భమని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, లింగాపూర్ ఉపసర్పంచ్ మోతివార్ గణపతి, రాంప్రకాష్, పోలే విష్ణు, రాదేశ్యం, గంగన్న, గణేష్, రమేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పాల్సే కైలాష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కారులో చెలరేగిన మంటలు

కారు పూర్తిగా దగ్ధం



**ఆగస్టు 30 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట పట్టణ పరిధిలోని 44 జాతీయ రహదారిపై కారులో మంటలు చెలరేగాయి,పోలీస్ వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా,బిక్నూర్ నుంచి హైదరాబాద్ వెళుతున్న , టీ ఎస్ 11యు 5137 గల కారు, రెడ్డిపల్లి బ్రిడ్జి వద్ద, రాగానే, కారు నుండి ఒకసారిగా మంటలు వ్యాపించాయి, మంటలను గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై వెంటనే వాహనాన్ని పక్కకు నిలిపి వేయడంతో పాటు, కారులో ఉన్న ప్రయాణికులను బయటకు దింపారు, దీంతో పెను ప్రమాదం తప్పింది అయితే మంటలు భారీగా వ్యాపించడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు వాహనాల, రాకపోకలకు అంతరాయం ఏర్పడింది,ఇది గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు వచ్చి మంటలను ఆర్పడంతో అంతా ఊపిరిపించుకున్నారు ,

# కొలువుల పేరుతో ఎర.. కోట్లలో దందా...



- భద్రాచలంలో రూ.10 కోట్ల ఉద్యోగాల కుంభకోణం?
- ఎమ్మెల్యే పాత్రపై అనుమానాలు: బీఆర్ఎస్ నేతలు

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30,** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అక్రమ వసూళ్లు, పైరవీలకు అడ్డాగా మారిందని, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి సుమారు రూ.10 కోట్లు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. తెలంగాణ టూరిజం హోటల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు మానే రామకృష్ణతో కలిసి ఆయన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై తీవ్ర విమర్శలు చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపించారు. పేద కుటుంబాలకు చెందిన యువతను నమ్మించి వారి భవిష్యత్తుతో చెలగాటమాడారని మండిపడ్డారు.

**ఎమ్మెల్యేకు తెలియకుండానే జరిగిందా?**

క్యాంపు కార్యాలయంలోనే ఉంటూ ఇంత పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతుంటే ఎమ్మెల్యేకు తెలియకుండా ఇదంతా జరిగిందా అని రాంప్రసాద్ ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక ఎమ్మెల్యే పాత్రపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

**ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్**

రూ.10 కోట్లుగా ఆరోపిస్తున్న ఉద్యోగాల వసూళ్ల వ్యవహారంపై ఉన్నతస్థాయి, నిష్పక్షపాత విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. వసూళ్లకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. తనకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే భావిస్తే, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాంప్రసాద్ సవాల్ చేశారు.

బాధితులకు డబ్బు తిరిగి ఇప్పించే వరకు, నిందితులకు శిక్ష పడే వరకు బీఆర్ఎస్ వారి తరఫున పోరాడుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు భద్రాచలంలో రాజకీయంగా కలకలం రేపుతున్నాయి. అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## తెలంగాణ రక్షణ సేన (౧=హా) పార్టీ లో చేరికలు



**సీకే న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఆదిలాబాద్ కేంద్రం టైలర్స్ కాలనీ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఇచ్చోడా మండలం కోమటిగూడా గ్రామానికి చెందిన ఆర్కే రవి గారి ఆధ్వర్యంలో 15 మంది యువకులు, తెలంగాణ రక్షణ సేన (౧=హా) పార్టీ లో స్వచ్ఛందంగా చేరారు. అలాగే పార్టీలో చేరిన వారికి తెలంగాణ రక్షణ సేన ౧=హా పార్టీ స్టేట్ అబ్జర్వర్ బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు. వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారమే తెలంగాణ రక్షణ సేన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో యువత ను పార్టీలో గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్కే రవి చకటి బాదిరావు కొట్నాక్ సునీల్ గేడం చందు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ఘనంగా శ్రావణ మాస ఉత్సవాలు



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30,**పాల్వంచ పట్టణంలోని గాంధీనగర్ 44వ డివిజన్‌లో 1951లో పెద్ద పాలచెట్టు కింద వెలసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రావణ మాసం మూడో ఆదివారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

భక్తులు పానకాలు సమర్పించడంతో పాటు కోడిపుంజులు, మేకపోతులతో మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి గడ్డం భాస్కర్‌దాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చింతలచెరువు రామ్మూర్తి దంపతులతో పాటు సీహెచ్ శకుంతల దంపతులు, దాట్ల ముత్తమ్మ దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించి భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి: కలెక్టర్ అంకిత్.




**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30,**ఆగస్టు 31న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని తెలిపారు.

ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన లిఖితపూర్వక ఫిర్యాదులను ప్రజావాణిలో సమర్పించాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే స్వీకరించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంతో పాటు అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## కారుమంచి శ్రీనివాసరావుకు ఘనంగా పదవీ విరమణ సన్మానం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న కారుమంచి శ్రీనివాసరావును పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలం ప్రభుత్వ సేవల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన కారుమంచి శ్రీనివాసరావు సేవలను పలువురు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, వంకాయలపాటి సత్యనారాయణ, అంబటి శాంతయ్య, నన్నక అప్పారావు తదితరులు పాల్గొని కారుమంచి శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు

## లచ్చగూడెం అభివృద్ధికి రూ.37.75 కోట్ల నిధులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**లచ్చగూడెం : చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో రూ.37.75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. గ్రామంలో విద్య, వైద్యం, రహదారి సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ పనులను చేపట్టనున్నారు.

ఇందులో భాగంగా రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాన్ని నిర్మించనున్నారు. అలాగే రూ.7 కోట్లతో చింతకాని--వందనం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి లచ్చగూడెం--నీరాడ పీఆర్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అదేవిధంగా రూ.1.75 కోట్లతో లచ్చగూడెం నుంచి అనంతారం వరకు బీటీ రోడ్డు నిర్మించేందుకు నిధులు కేటాయించారు.

ఈ అభివృద్ధి పనులు పూర్తయితే లచ్చగూడెం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## శ్రీ శ్రీ బీరప్ప-అక్క మహాంకాళి, బుగ్గ పోషమ్మ దేవుళ్ళ బోనాలు :



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 30** వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం రోజున కురుమ-గొల్ల సంఘం ఆధ్వర్యంలో డోలు వాహిద్యాల నడుమ ఆడుతూ పాడుతూ శ్రీ శ్రీ శ్రీ బీరప్ప-అక్క మహాంకాళి,బుగ్గ పోషమ్మ దేవుళ్ళకు శ్రావణ మాస బోనాలు భక్తి శ్రద్దలతో సమర్పించడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో పెద్ద కురుమ ఎమ్మె లింగస్వామి,పెద్ద గొల్ల కుందారపు భాస్కర్ మరియు కుల పెద్దలు,యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం



**మధిర, ఆగస్టు 30(సికె న్యూస్)ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఢ విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పర్యటనలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పాల్గొన్నారు.

చింతకాని, బోనకల్ మండలాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులతో సమీక్షించారు.

ఈ పర్యటన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం నియోజకవర్గ అభివృద్ధి, మధిర మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను నాయకులతో చర్చించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధనికుమార్, మిర్యాల రమణ గుప్త, సూర్యదేవర కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి, కౌన్సిలర్ బెజ్జం రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

**మధిర, ఆగస్టు 30(సికె న్యూస్)ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఢ విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పర్యటనలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పాల్గొన్నారు.

చింతకాని, బోనకల్ మండలాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులతో సమీక్షించారు.

ఈ పర్యటన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం నియోజకవర్గ అభివృద్ధి, మధిర మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను నాయకులతో చర్చించారు.



ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధనికుమార్, మిర్యాల రమణ గుప్త, సూర్యదేవర కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి, కౌన్సిలర్ బెజ్జం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు--మహబూబాబాద్ ప్రధాన మార్గంలోని ఒడ్డుగూడెం బస్‌స్టాప్‌పై దృష్టి సారించాలని ప్రయాణికుల విజ్ఞప్తి

**ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ (మాదారం క్రాస్‌రోడ్డు) బస్‌స్టాప్‌లో ఆర్టీసీ బస్సులు నిలపాలి**
**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భూక్యా సురేష్ నాయక్ వినతి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సీకే న్యూస్, ఆగస్టు 30, ఇల్లెందు ప్రతినిధి : -**

ఇల్లెందు--మహబూబాబాద్ ప్రధాన మార్గంలోని ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ (మాదారం క్రాస్‌రోడ్డు) వద్ద ఎప్పటినుంచో ఉన్న బస్‌స్టాప్‌లో ఆర్టీసీ బస్సులు సక్రమంగా నిలవకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ బస్‌స్టాప్‌ను పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 20--25 గ్రామాల ప్రజలు విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపారం తదితర అవసరాల కోసం వినియోగిస్తున్నారు. బస్సులు సక్రమంగా నిలవకపోవడంతో ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, కార్మికులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సులకు క్రమం తప్పకుండా నిలుపుదల కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సులు కూడా అక్కడ ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ సమస్యపై తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని భూక్యా సురేష్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ నేతల ఘాటైన కౌంటర్.

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్.**



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30,**కాంగ్రెస్ పార్టీ, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ డెవలప్‌మెంట్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ చింతీరాల రవికుమార్ అన్నారు.

నవాబుకు కాంగ్రెస్‌తో ఎలాంటి సంబంధం లేదని, పార్టీకి నచ్చని కారణంగానే అతడిని తొలగించామని తెలిపారు. భరత్‌కు కూడా కాంగ్రెస్ సభ్యత్వం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేకు సీసీగా కళ్యాణ్‌ను నియమించింది బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు కాదా? అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్, ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో 20 వార్డుల్లో ఒక్క వార్డు మాత్రమే గెలిచిన వారు ప్రజల మద్దతుతో ఎన్నికైన ఎమ్మెల్యేను విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా భద్రాచలం అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని, ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడంతో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

భద్రాచలంలో గతంలో జరిగిన సెటిల్మెంట్లు, దందాల గురించి ప్రజలకు పూర్తిగా తెలుసన్నారు. ఇసుక ర్యాంపు వ్యవహారాన్ని ప్రజలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. “మీరు మర్చిపోయినా ప్రజలు మర్చిపోలేదు” అన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే 25 వేల ఓట్లతో ఓడిపోతారని బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ, తమ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని ఘాటుగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని, ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చే స్క్రిప్టులను చదివే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

ప్రజల శుభకార్యాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించడం భారతీయ సంస్కృతిలో సహజమని, దానిని కూడా రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు. గతంలో తమ పార్టీ కార్యాలయ పరిస్థితి గురించి ప్రజలకు తెలుసని, అలాంటి వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. “కాంగ్రెస్ పార్టీ జోలికి వచ్చినా.. ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదు. ప్రజల కోసం నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలి. లేదంటే ప్రజలే తగిన సమాధానం చెబుతారు. ఖబడ్దార్!” అని వారు హెచ్చరించారు.

## లింగరాజుపల్లిలో ఘనంగా గ్రామ దేవతల బోనాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 30.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ లింగరాజుపల్లి: గ్రామంలో గ్రామ దేవత బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి బొడిగ లింగస్వామి మరియు గ్రామ పెద్దలు పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.

మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం గ్రామ దేవతకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళల బోనాల ఊరేగింపుతో గ్రామ వీధులు భక్తి సందడితో కళకళలాడాయి. గ్రామ సంప్రదాయాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామపంచాయతీ సిబ్బంది మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు మండల శాఖ మండల నాయకులు యువకులు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 25 అడుగుల బావిలో పడిన వృద్ధురాలు..

- కాకరకాయలు కోయడానికి వెళ్లి బావిలో పడ్డ వృద్ధురాలు
- బావిలో పడి కేకలు.. విద్యార్థి గుర్తించి గ్రామస్థులకు సమాచారం

**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఆగస్టు 30 2026:** కాకరకాయలు కోయడానికి వెళ్లిన ఓ వృద్ధురాలు ప్రమాదవశాత్తు సుమారు 25 అడుగుల లోతున్న ఇరుకుబావిలో పడిపోయిన ఘటన ఏన్కూరు మండలంలోని సూర్య తండ గ్రామపంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆమెకు ప్రాణాపాయం తప్పడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.

స్థానికుల వివరాల ప్రకారం..మర్సుకుంట గ్రామానికి చెందిన మోత్కూరి రాజమ్మ (సుమారు 60 సంవత్సరాలు) కాకరకాయలు కోయడానికి వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న ఇరుకుబావిలో జారిపడ్డారు. సుమారు 25 అడుగుల లోతు ఉన్న బావిలో పడిపోయిన రాజమ్మ భయంతో కేకలు వేయడంతో సమీపంలోని ఇంట్లో చదువుకుంటున్న ఓ విద్యార్థి ఆ శబ్దాలను గమనించాడు.

వెంటనే బయటకు వచ్చి బావి వద్దకు వెళ్లి చూడగా రాజమ్మ బావిలో పడిపోయి ఉండటాన్ని గుర్తించాడు. విషయాన్ని వెంటనే గ్రామస్థులకు తెలియజేయడంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. స్థానికులు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టి నిచ్చెన తదితర సాయంతో ఆమెను బావి నుంచి సురక్షితంగా బయటకు తీశారు.

ఈ ప్రమాదంలో రాజమ్మకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. సకాలంలో విద్యార్థి స్పందించి గ్రామస్థులకు సమాచారం అందించడంతో ఆమెను వెంటనే బయటకు తీయగలిగారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

# ఉచిత బట్టలు, సామాన్లు -పంపిణి



మధిర టౌన్ ఆగస్టు 30(సికె న్యూస్)ప్రతినిధి మధిర లో మానవ సేవే భగవంతుని సేవగా భావిస్తు... నిరంతరం సంఘ సేవలో.. నిమగ్నమైన ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశమిత్ర ) లంకా సేవా ఫౌండేషన్ నిర్వహకులు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాతబట్టల కేంద్రం, హెల్పింగ్ హోమ్ ద్వారా ఆదివారం ఉదయం స్థానిక అజాద్ రోడ్ లో కొండయ్య గృహం వద్ద వివిద దాతలు ఇచ్చిన “ఆ పాత వస్త్రాలు, సామానులు “ప్రముఖ సిపిఎం నాయకులు శీలం నర్సింహా రావు చేతుల మీదుగా వివిధ సంచార జాతులు కుటుంబాలకు అందజేసినారు. అదే విధంగా శీలం నర్సింహరావు కూడ తన ఇంట్లో అదనపు దుస్తులు వితరణ చేయగా కొంతమంది దాతలు మడుపల్లికు చెందిన సాగి వెంకట్రావమ్మ , మధిర సిపిఎం మహిళా నాయకులు మండవ ఫణింద్ర కుమారి, మధిర నివాసులు చావా నరసింహరావు, ప్రముఖులు అజాద్ రోడ్డు నివాసులు మన్నే ప్రభాత్ పార్వతి దంపతులు, ఇంకా అనేక ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు రాజకీయ నాయకులు కొండయ్య గృహం వద్ద అందజేయగా వాటిని నిరుపేదలకు అందజేసి మానవత్వం చాటుకున్నారు.

ఈ సందర్భంగా సిపిఎం నాయకులు శీలం నర్సింహా రావు మాట్లాడుతూ నిరుపేద లకు సహాయం చేయటం ఎంతో అభినందనియం అని, ఇలాంటి సేవలు సమాజహితంనకు ఎంతో మేలు అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజలకు డిజిటల్ సేవలందించాలనే ఆలోచన అభినందనీయం

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- శ్రీ వినాయక ఆన్లైన్ సెంటర్ ప్రారంభోత్సవం
- ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం సి.కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 30 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో వినయ్ ఏర్పాటు చేసిన శ్రీ వినాయక ఆన్లైన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని రకాల ఆన్లైన్ సేవలు ఒకే చోట లభించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ,సెంటర్ నిర్వాహకులకు వ్యాపారంలో మంచి విజయం సాధించాలని శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు చెట్ల పావని నర్సింలు,కానుగు అనంతయ్య,ఈశ్వర్ రాజు,మాజీ సింగల్ విండో డైరెక్ట్ ముత్యాల నరసింహులు గౌడ్,యువ నాయకులు కంసాన్పల్లి బాలరాజ్,దినేష్ సాగర్,శివ చారి,అన్వారీ రాజు,అఖిబ్,రమేష్,తుప్పుడు క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు

# భట్టి విక్రమార్క కు వినతిపత్రం అందించిన మనోహర్ బాబు యూత్ సభ్యులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని గ్రామంలో ఉన్న సమస్యలపై మనోహర్ బాబు యూత్ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కు వినతిపత్రం అందించడం జరిగింది.

1. ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికరించి 20 పడకల ఆసుపత్రి గా ఏర్పాటు చేయాలనీ
2. మండల కేంద్రంలో 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని
3. చింతకాని ప్రధాన సెంటర్లో ఉన్న ఖాళీ స్థలములో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలనీ
4. పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పెద్ద తూము కాలువ ను కాంక్రీట్ వాల్ తో నిర్మాణం చేపట్టాలని
5. గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణం కొరకు
6. గ్రామంలో నూతన అంగనవాడి నిర్మాణం కొరకు
7. ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని
8. గ్రామంలో ఓపెన్ జిమ్ చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు కొరకు
9. వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనం నిర్మాణం కొరకు.
10. చెన్నకేశవ స్వామి దేవస్థానం అభివృద్ధి నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలని.
11. గ్రామంలో మిగిలియున్న సిసి రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం చేపట్టాలని. 12. చేనులకు వెళ్లే డొంక రహదారుల నిర్మాణం చేపట్టాలని

పైన తెలిపిన వినతులను పరిశీలించి అత్యవసరమైన వాటిని తక్షణమే కలెక్టర్ కు ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కోలా నాగేశ్వరావు, నారపోగు రామకృష్ణ, షేక్ రహీమ్ తుల్లా, షేక్ షాంసుద్దీన్, ఖాజా,బండి రమణ కిలారు బాబురావు, వేముల ఆకాష్ పొనుగోటి బాబు పాల్గొనరు

# అయ్యవారిపల్లె గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే



- పల్లె వెలుగుని లక్ష్యం.. ప్రగతి కాంతులే ఆశయం..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- రూ. 10 లక్షలతో నిర్మాణం
- గ్రామ సమస్యలపై వార్డు సభ్యురాలు మంజుల వినతి.. స్పందించిన ఎమ్మెల్యే
- సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం
- అయ్యవారిపల్లి గ్రామానికి ఎమ్మెల్యేకు బ్యాండ్ బాజాలతో ఘన స్వాగతం

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 30: పల్లె వెలుగులే లక్ష్యంగా.. ప్రగతి కాంతులే ఆశయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ప్రస్తుతం తన ముందున్న ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాలలోనూ పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు గ్రామాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రమైన, దేశమైన అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. అయ్యవారిపల్లి గ్రామ ప్రజలు గోపాల్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకొని గ్రామాభివృద్ధికి తమకు తాముగా ముందడుగు వేశారని, ఇది నా అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులోనూ గ్రామానికి అవసరమైన అన్ని వసతులు తాను కల్పిస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో నెలకొన్న కొన్ని సమస్యలను తీర్చాలంటూ ఎమ్మెల్యే చేతికి రాఖీ కడుతూ ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు మంజుల ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో వీధిలైట్లు, ఫ్లడ్ లైట్ లు ఏర్పాటు చేయడంతో పాటు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆమె కోరారు. అదేవిధంగా అదనంగా 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సానుకూలంగా స్పందించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని వార్డు సభ్యురాలు మంజులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ముబారక్ అలీ ఖాన్, అయ్యవారి పల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి, సర్పంచ్ గోపాల్ రెడ్డి, అంజిరెడ్డి, రఘుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మంజుల, ఉపసర్పంచి మల్లేష్, సత్యమయ్య, యూత్ కాంగ్రెస్ హరీశ్వర్ రెడ్డి, ప్రసాద్, వెంకట్ రెడ్డి, లంకల నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరసింహ రెడ్డి, యాదయ్య, రాజ్ కుమార్, రాజశేఖర్, మహబూబ్, ఉప్పరిగడ్డ తండా సర్పంచ్ చందు నాయక్, గణేష్ నాయక్, తిక్కన్న, చించోడ్ సర్పంచ్ ఆర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# అయ్యవారిపల్లెలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

- హనుమంతుడి గుడి - ఇందిరమ్మ గృహం లేని ఊరేలేదు..!
- ఇందిరమ్మ ఇంటికి అంగరంగ వైభవముగా ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- లబ్ధిదారులలో ఆనందోత్సాహం..
- గృహప్రవేశానికి పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులు
- అయ్యవారిపల్లి సర్పంచి గోపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు భరత సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు సంప్రదాయంగా వస్త్రాలు పెట్టిన ఎమ్మెల్యే



షాద్ నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 30: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతోనే ఇందిరమ్మ ఇంటి కల సాకారం అయిందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఒక పండుగ వేడుకలా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఈ గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన లబ్ధిదారులకు కొత్త బట్టలు పెట్టి సంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ మేరకే గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తున్నామని వెల్లడించారు. అర్హత ఉన్నప్పటికీ ఇండ్లు రానివారికి రెండవ విడత తప్పకుండా వచ్చే ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వం రెండు పడకల ఇండ్ల పేరుతో మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం అలాకాకుండా పార్టీలకు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తుందని అన్నారు. హనుమంతుడి గుడి, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం ఉండదని తన కార్యకర్తలు చెబుతుంటే సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. పెద్ద కులస్తులలో కూడా ఎందరో నిరుపేదలు ఉన్నారని వారిని కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. నేతలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతోనే ఇందిరమ్మ ఇల్లు సాధ్యమైందని లబ్ధిదారు సుమతమ్మ కుమారుడు విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎప్పటినుంచో ఇందిరమ్మ ఇంటి కోసం ప్రయత్నిస్తున్నామని, తమకున్న అర్హత గుర్తించి ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఇంటిని మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఉన్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు సొంత ఇల్లు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఇందిరమ్మ ఇంటితో తమ కల నెరవేరిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఇప్పుడు ప్రస్తుతం ఏ గ్రామంలోనైనా,ఆంజనేయస్వామి ఆలయం లేని ఊరు లేదు.అలాగే ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు కూడా లేదు.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ఘనత అని కాంగ్రెస్ మహిళా నాయకురాలు, గ్రామ వార్డు మెంబర్ మంజులా రెడ్డి పేర్కొన్నారు. తాను 2010లో నిర్మించుకున్న ఇల్లు కూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని ఆమె స్పష్టం చేశారు, ఇప్పుడు కూడా ఎందరో నిరుపేదలు కాంగ్రెస్ హయాంలోనే ఇల్లు నిర్మించుకోగలిగారని వెల్లడించారు. ఎమ్మెల్యే తమ గ్రామానికి 21 ఇల్లు ఇచ్చారని, ప్రస్తుతం అందరూ నిర్మించుకునేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. మరో 20 ఇండ్లు అవసరం ఉన్నాయని ఎమ్మెల్యేలకు తెలిపారు. తనను ఇంటి యజమానిని చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రస్తుత సింగల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

పార్టీలు కులాలు చూడకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వారికి కూడా ఏడు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం అర్హుల అందరిని గుర్తించి ఇండ్లు అందజేసిందని అన్నారు. నియోజకవర్గానికి అత్యధిక శాతం ఇంట్లో ఇప్పించడంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ముబారక్ అలీ ఖాన్, అయ్యవారి పల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి, సర్పంచ్ గోపాల్ రెడ్డి, అంజిరెడ్డి, రఘుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మంజుల, ఉపసర్పంచి మల్లేష్, సత్యమయ్య, యూత్ కాంగ్రెస్ హరీశ్వర్ రెడ్డి, ప్రసాద్, వెంకట్ రెడ్డి, లంకల నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరసింహా రెడ్డి, యాదయ్య, రాజ్ కుమార్, రాజశేఖర్బి మహబూబ్, ఉప్పరిగడ్డ తండా సర్పంచ్ చందు నాయక్, గణేష్ నాయక్, తిక్కన్న, చించోడ్ సర్పంచ్ ఆర్ శ్రీనివాస్, చించోడు అజ్మత్ బాబా, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు మీ చేతుల్లోనే







- ‘హలో స్వేరో--చలో గంగాధర్’ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపు
- చదువు, ఆరోగ్యం, విజ్ఞానంపై దృష్టి సారించాలి: సర్పంచ్ చాపలమడుగు వీరబాబు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ యువత భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని, చదువు, విజ్ఞానం, ఆరోగ్యంపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా గంగాధర్ మండలంలో క్విట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ‘హలో స్వేరో--చలో గంగాధర్.. తెలంగాణ యువత భవిష్యత్తు మీ చేతుల్లోనే’ అనే అంశంపై జ్ఞాన సమ్మేళనం, రన్నింగ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా చింతకాని మండలం తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెల్లాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ వీరబాబును పూలదండతో ఘనంగా సత్కరించారు. యువతకు మంచి మార్గదర్శకత్వం అందిస్తూ, సమాజానికి ప్రయోజనం చేకూరే కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న వీరబాబును ఈ సందర్భంగా అభినందించారు.డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రస్తుత కాలంలో కొందరు యువత డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితంగా ఉంచుకుని, దానిని విద్య, విజ్ఞానం, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో విద్య, విజ్ఞానం, ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత చదువుపై దృష్టి పెట్టి తమలోని ప్రతిభను వెలికితీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువత టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని, మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా వాటిని విద్య, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కోసం వినియోగించుకోవాలని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు, జ్ఞానం, ఆరోగ్యాన్ని జీవితానికి పునాదులుగా చేసుకుంటే యువత ఎన్నో విజయాలు సాధించగలదని అన్నారు.యువతకు స్ఫూర్తినిస్తూ, మంచి మార్గంలో నడిపిస్తూ సమాజానికి ప్రయోజనం కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను సర్పంచ్ వీరబాబు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల యువతలో చైతన్యం తీసుకురావడంతో పాటు, వారి భవిష్యత్తుకు మంచి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు.

## నూతన వధువు వారిని ఆశీర్వదించిన, ఎమ్మెల్యే

బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా, ఊరడి యాదగిరి యాదవ్ చెల్లి పెళ్ళిలో



**ఆగస్ట్ 30 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం కర్నాల్‌పల్లి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ ఉరడి యాదగిరి చెల్లెలు కళ్యాణి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారితోపాటు జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు,

## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ

- జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజి గౌడ్



**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న రాయిని గూడెం లో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ముత్యాలమ్మ తల్లి మారెమ్మ తల్లి కనకదుర్గమ్మ అమ్మవారి తల్లులా ఆశీస్సులు గ్రామస్తులు అందరిపై ఉండాలని గ్రామంలో పాడిపంటలు మంచిగా పండి పశుసంపద మెరుగుపడాలని గ్రామంలో ఉన్న యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావాలని సూర్యపేట జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాయినిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి యాటబలి చేశారు
డీజే వాయిద్యాలు కోలాటాలు భక్తిశ్రద్ధలతో అత్యున్నత వైభవంగా నిర్వహించుకున్నాం ముత్యాలమ్మ బోనాల పండుగ రాయనిగూడెం ప్రజానీకం భక్తులు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు మనస్ఫూర్తిగా పొందారు అమ్మవారు ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండు గురవయ్య గుండు నరసింహ గుండు నరేష్ గుండు అశోక్ గుండు ప్రవీణ్ గుండు శ్రీను తుమ్మల కోటయ్య పరమేష్ ముత్యాలు లక్ష్మడు వీరాంజి మిథున్ ఎలేంద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు

## చింతకాని గ్రామం లో భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకానిలో గౌరవనీయుల శ్రీమల్లు బట్టి విక్రమార్క పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. చింతకాని ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణాల కొరకు 45 లక్షలు మంజూరు చేయడం జరిగింది.
భట్టి విక్రమార్క కు కు ఘన స్వాగతం
చింతకానిలో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్కకు కోలాటం ,డీజే లతో పూలతో కార్యకర్తలు బట్టి ఘన స్వాగతం పలికారు.
విక్రమార్క కు తెనేటి విందును ఇచ్చిన మనోహర్‌లి
అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన అనంతరం మల్లు భట్టి విక్రమార్క నేరుగా సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఇంటికి వెళ్లి తేనేటి విందును స్వీకరించడం జరిగింది కుటుంబంతో ఆప్యాయత గా దాదాపు 30 నిమిషాల పాటు చర్చించడం జరిగింది.
అనంతరం చింతకాని సమస్యలపై వినతి పత్రం అందించిన మనోహర్ బాబు.
ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు కన్నీబోయిన గోపి, మండల నాయకులు చింతకాని వార్డు మెంబర్లు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పొద్దుటూరు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాలు వేడుకలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో శ్రావణమాస బోనాలు కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలందరూ కలిసి అంగరంగ వైభవంగా గ్రామ బొడ్రాయి వద్ద పూజల నిర్వహించి అనంతరం గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా బోనాల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థుల ఆకలి తీర్చిన అన్నదాత..కే.సత్తయ్యకు ఘన వీడ్కోలు



- ఘనంగా పెద్దేముల్ బీసీ హాస్టల్ కుక్ కే.సత్తయ్య ఉద్యోగ విరమణ అభినందన సభ
- వంట మనిషిగా కే.సత్తయ్య చేసిన సేవలు మరువలేనివి
- తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు నూలి శుభప్రద్ పటేల్

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 30:**తరతరాల విద్యార్థుల ఎదుగుదలే తన కర్తవ్యంగా భావిస్తూ సుమారు నాలుగు దశాబ్దాల పాటు వసతి గృహ విద్యార్థులకు సేవలందించిన పెద్దేముల్ ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం కుక్ (వంట మనిషి) కే.సత్తయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన సభను ఘనంగా నిర్వహించారు. పెద్దేముల్‌లోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు,వసతి గృహ సిబ్బంది,స్నేహితులు, ఆత్మీయులు,విద్యార్థులు పాల్గొని సత్తయ్యను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు నూలి శుభప్రద్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని సత్తయ్య సేవలను కొనియాడారు.సుమారు 40 ఏళ్ల పాటు వసతి గృహ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడంతో పాటు, వారి బాగోగులను కుటుంబ సభ్యుడిలా చూసుకున్నారని ప్రశంసించారు.ఉద్యోగం కేవలం విధిగా కాకుండా విద్యార్థుల పట్ల బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయడం అభినందనీయమన్నారు.వసతి గృహంలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడంలో సత్తయ్య వంటి సిబ్బంది అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.విద్యార్థులకు సమయానికి భోజనం అందించడం నుంచి వారి అవసరాలను గుర్తించి ఆప్యాయంగా చూసుకోవడం వరకు ఆయన అందించిన సేవలు ప్రత్యేకమైనవన్నారు.ఉద్యోగ విరమణ పొందుతున్న కే.సత్తయ్యకు వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ బీసీ బాలుర వసతి గృహం వార్డెన్ జి.శ్రీనివాస్,సీనియర్ ఉపాధ్యాయులు కుమ్మరి అంజయ్య,శుభప్రద్ పటేల్ వెంట సీనియర్ నాయకులు దాసన్న,బాను,మారుతి,విజయ్, రాము గౌడ్, సాయి,నాగులపల్లి చంద్రశేఖర్, హాస్టల్ సిబ్బంది బోయిని మొగులప్ప,యాదయ్య, హాస్టల్ విద్యార్థులు, కే.సత్తయ్య కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం.. అక్రమార్కులకు ఇల్లందు సీఐ వార్నింగ్!

గంజాయి, సైబర్ నేరాలు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. ఇల్లందు సీఐ టి. సురేష్ కఠిన హెచ్చరిక




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సీకే న్యూస్, ఆగష్టు 30,**ఇల్లందు ప్రతినిధి : –ఇల్లందు సర్కిల్ పరిధిలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా సహించేది లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సీఐ టి. సురేష్ గౌడ్ స్పష్టం చేశారు. సమాజానికి హాని కలిగించే ఏ చిన్న సంఘటన జరిగినా కఠిన చర్యలు ఉంటాయని అక్రమార్కులను తీవ్రంగా హెచ్చరించారు.
అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి:
గంజాయి ఒ డ్రగ్స్ రహిత సమాజం, గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల విక్రేతలపై పిడి యాక్ట్ (గూణ ాూవ్) నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని పేర్కొన్నారు.
సైబర్ నేరాలు ఒ మోసాలు: ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, నకిలీ పత్రాల తయారీ మరియు నకిలీ కరెన్సీ చలామణి చేసే ముఠాల ఆటకట్టిస్తామన్నారు. అనుమానాస్పద లింకులు, కాల్స్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.
అక్రమ వ్యాపారాలు ఒ బెట్టింగ్: అక్రమ మద్యం తయారీ, అక్రమ ఇసుక రవాణా, జూదం, బెట్టింగ్ రాయుళ్లపై కఠిన చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు.
ప్రజా రక్షణే ప్రథమ ప్రాధాన్యం:
దొంగతనాలు, దోపిడీల నివారణకు రాత్రిపూట గస్తీని పెంచామని సీఐ సురేష్ గౌడ్ తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, సైబర్ వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. అలాగే, రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు.
శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారాన్ని ప్రజలు పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా సీఐ సురేష్ గౌడ్ వెల్లడించారు.

# నేడు మానుకోటకు మంత్రి పొంగులేటి..!



**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రేపు మహబూబాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు.**

**సికె న్యూస్ ఆగష్టు 31 మహబూబాబాద్ ప్రతినిధి:**దుర్గం మురళి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార--పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రేపు మహబూబాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ హిమాయత్‌సాగర్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి కేసముద్రం చేరుకుంటారు. ఉదయం 10:30 గంటలకు కేసముద్రంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం 11:30 గంటలకు కేసముద్రం మండలంలో మున్సిపాలిటీ బిల్డింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 11:45 గంటలకు ఇనుగుర్తి, సీరోల్, దంతాలపల్లి తహసీల్దార్ కార్యాలయ భవనాలకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు నారాయణపురం గ్రామంలో నూతన పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేస్తారు. అనంతరం కేసముద్రంలో మధ్యాహ్న భోజనం ముగించుకుని 1:30 గంటలకు మహబూబాబాద్‌కు బయలుదేరుతారు. మధ్యాహ్నం 2 గంటలకు మహబూబాబాద్ ×ఞూజకు చేరుకుని సాయంత్రం 6 గంటల వరకు గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. సమీక్ష అనంతరం సాయంత్రం 6 గంటలకు రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు బయలుదేరి రాత్రి 8:30 గంటలకు హిమాయత్‌సాగర్‌లోని తన నివాసానికి చేరుకుంటారు.”

# పందిళ్ళపల్లి గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు.



**సి కే న్యూస్ ఖమ్మం ప్రతినిధి.** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామంలో కొలువైన శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల ఆదివారం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని, ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు. డీజే వాయిద్యాలు, డప్పు వాయిద్యాలతో గ్రామ వీధుల గుండా భక్తులు ఊరేగింపుగా బయలుదేరారు. యువకులు చేసిన కోలాటం, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్, గ్రామ ఉపసర్పంచ్,పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ముత్యాలమ్మ తల్లి బోనాల సమర్పించారు.

## సీతంపేట గ్రామంలో వైభవంగా శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం సీతంపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి – పానకాలరావు గార్ల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి బోనాల కార్యక్రమం వైభవంగా జరిగిందిలి .
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికీ బోనాలు సమర్పించారు

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ

- సర్పంచ్ కేతేపల్లి నరసయ్య మండలఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు మేకల మల్లారెడ్డి



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి కనకదుర్గమ్మ తల్లి బోనాల పండుగ గ్రామస్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించామని గ్రామ సర్పంచ్ కేతేపల్లి నరసయ్య ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి అన్నారు గ్రామంలో అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి ముత్యాలమ్మ తల్లికి కనకదుర్గమ్మ తల్లికి బోనం సమర్పించి తదనంతరం గ్రామంలో యాటబలి కోడిబలి నిర్వహించామని వారు అన్నారు గ్రామంలో పాడిపంటలు చల్లగా పండాలని పశు సంపద మెరుగుపడాలని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగిన పలు వివాహ వేడుకల్లో బి.యస్.కేశవ్,మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులులి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ... నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని కోరుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్ చంటన్న మోహన్ గోపాల్ ఎచీ= జగదీష్ నర్సింహులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోటేష్ చిత్తర్ కిరణ్ కమ్మరిరాము నర్సింహాలు వడ్డేకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** : మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే
ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలో మేకలసోంపల్లి, సద్దలోని పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.
మల్దకల్ మండలం మేకల సోంపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి పద్మమ్మ ఎ/శీ శ్రీ బొజ్జన్న
సద్దలోని పల్లి గ్రామంలో శ్రీమతి వడ్ల శకుంతల ఎ/శీ శ్రీ వడ్జ విష్ణు కు మరియు మల్దకల్ కు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది . నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .
ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.
గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.
ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.
ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....
ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...
ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, రాజు వైస్ ఛైర్మెన్ విష్ణు, సర్పంచులు జయరాముడు, తూం కృష్ణ రెడ్డి, నాయకులు సత్య రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ, మహమ్మద్, రామకృష్ణ, రాంగోపాల్, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుపాకుల గురవయ్యను పరామర్శించిన సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన తుపాకుల గురవయ్య పాముకాటుకు గురి కావడంతో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పరామర్శించారు త్వరగా కోలుకోవాలని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

## గోదావరి మాతకు దివ్య హారతులు..

**గోదావరి తీరాన భక్తి పారవశ్యం..**



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 30**
భద్రాచలం పుణ్యక్షేత్రంలోని గోదావరి స్నాన ఘట్టాల వద్ద శ్రావణ బహుళ విదియ సందర్భంగా ఆదివారం సాయంత్రం గోదావరి మాతకు దివ్య హారతి నిర్వహించారు. శ్రావణ మంగళగౌరీ, శ్రావణ మహాలక్ష్మి ప్రీత్యర్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజల రవికుమార్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం నుంచి పురోహితులు గోదావరి మాతకు హారతులు సమర్పించారు. అనంతరం గణపతి పూజ, దీపోత్సవం నిర్వహించి, గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారు.
లోకకల్యాణార్థం ప్రతి ఆదివారం గోదావరి హారతి నిర్వహిస్తున్నామని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు గోదావరి మాత ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.
అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించి, పాపకొల్లు వీరభద్ర శర్మ సమర్పించిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. హారతి కార్యక్రమానికి అవసరమైన పూజా సామగ్రిని రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్, భద్రాచలం అందించింది.
ఈ కార్యక్రమంలో పురోహితులు పవన్‌కుమార్ శర్మ, తిరుపతిరావు, పీవీఎస్ఎన్ రెడ్డి, రామకృష్ణ, శివబాబు, చంద్రశేఖర్, రామ్‌చరణ్ తేజ, రామాచారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## పలు వివాహం వేడుకలు, నామకరణం మహోత్సవం, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే సతీమణి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని వివిధ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహం వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి
అదే విధంగా గద్వాల టౌన్ రాంప్రసాద్ బ్యాంక్ హాల్ నందు నామకరణం మహోత్సవం వేడుకలు లిఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగినది.
పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది
గద్వాల మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి
ఈరోజు గద్వాల నియోజకవర్గం
గద్వాల మండలం పరిధిలోని కొండపల్లి, తెలుగోనిపల్లి, అనంతపురం, గ్రామంలో మరియు గద్వాల టౌన్ లో నది అగ్రహారం నందు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి హాజరయ్యారు.
నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగిందిలి .
నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .
ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకుడు రమేష్ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సర్పంచులు నాగేష్, కురువ రాముడు, కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు పూడూర్ కృష్ణ, ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్స్ మధుమతి రాధామ్మ రెడ్డి నాయకులు గోపిరెడ్డి, ఆలూరు రామయ్య శెట్టి రాంబాబుగౌడ్, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి కేశవరెడ్డి, నాగేంద్ర యాదవ్ రామాంజనేయులు ధర్మ నాయుడు, కిరణ్ వీరేష్, రమేష్ నాయుడు,

## పెద్దతండలో మారెమ్మ అవ్వ ఆలయ నిర్మాణానికి భూమి పూజ...



సర్పంచ్ నారియా నాయక్.

**మల్దకల్ ఆగస్టు 30 :** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దతండ గ్రామ ప్రజల ఆరాధ్య దైవాలైన శ్రీ సేవాలాల్ మహారాజ్, మారెమ్మ అవ్వ ఆలయ నిర్మాణానికి పెద్దతండ గ్రామ సర్పంచ్ నారియా నాయక్ ఘనంగా భూమి పూజ నిర్వహించారు.గ్రామ భవిష్యత్తును,ప్రజల ఆధ్యాత్మిక సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయన ఈకార్యక్రమాన్ని చేపట్టారు.
సొంత నిధులతో ఆలయ నిర్మాణం ఆలస్యం కాకుండా, గ్రామ ప్రజలపై ఉన్న నమ్మకం ఉన్న భక్తితో సర్పంచ్ నారియా నాయక్ తన సొంత నిధులను వెచ్చించి ఈ ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. ఒక సర్పంచ్‌గా గ్రామానికి సొంత ఖర్చులతో గుడి కట్టించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గిరివర్ధన్ రెడ్డి నాయకత్వంలో మేడ్చల్ జిల్లాలో బీజేపీ మరింత బలోపేతం,



**నూతన జిల్లా అధ్యక్షుడికి బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అభినందనలు,**

**షాద్ నగర్ నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 30:** మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా శ్రీ డి. గిరివర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంపై బీజేపీ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గిరివర్ధన్ రెడ్డికి ఆయన హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా పార్టీ సిద్ధాంతాల కోసం నిరంతరం కృషి చేసిన గిరివర్ధన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు అనుభవం అంకితభావం క్రమశిక్షణతో పార్టీ కోసం పనిచేసిన గిరివర్ధన్ రెడ్డికి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం సంతోషకరమైన విషయమని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు ఆయన నాయకత్వంలో మేడ్చల్ అర్బన్ జిల్లాలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు
ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ మరింత చురుగ్గా పోరాటాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నూతన జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి నాయకత్వం ఎంతో దోహదపడుతుందని అన్నారు.

## పాతర్లపాడు గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** పాతర్లపాడు, ళిచింతకాని మండలం /ఖమ్మం జిల్లారి: గ్రామంలో కొలువైన శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి.
ఈ సందర్భంగా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని, ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు. డీజే వాయిద్యాలు, డప్పు వాయిద్యాలతో గ్రామ వీధుల గుండా భక్తులు ఊరేగింపుగా బయలుదేరారు. యువకులు చేసిన కోలాటం, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్, గ్రామ ఉపసర్పంచ్,పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, గ్రామం సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు శ్యామల హనుమంతు నాయుడు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాల్లో జరిగిన పలు వివాహా వేడుకలకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.....
వీరి వెంట,నూర్ పాషా,వెంకటేష్ నాయుడు, రాముడు,రాజునాయుడు,యు.తిరుమలేష్,శ్రీరాములు, మోహన్ యాదవ్,గోవిందు,రాము, నరసింహులు,మద్దిలేటి, తిమ్మప్ప, లక్ష్మణ,వీరేష్,భాస్కర్, మహేందర్, ఆంజనేయులు,రవి,నరేష్,హరికృష్ణ , జయన్న,గోవిందు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు....

## ప్రతి పేదింటి బిడ్డకు మీ అన్నగాఅండగా ఉంటా

**బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పిలుట్ల రఘు**



**హుజూర్నగర్ సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ఉన్న పేదింటిఆడబిడ్డల కళ్యాణ కార్యక్రమంలో మీకు అండగా ఉంటానని నిమేజిక వర్గ బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు అన్నారు పాలకీడు మండల కేంద్రం లో ఉన్న శూన్యం పాడు గ్రామంలో జరిగిన రమావత్ దివ్య శ్రీనివాస్ విహాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి రఘు అన్న పెళ్లి కానుకగా పట్టుచీర పట్టు పంచవెండిమెట్టలు కిట్టు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి రమావత్ అశోక్ నాయక్ భాస్కర్ నాయక్ రవి నాయక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు శ్యామల హనుమంతు నాయుడు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో జరిగిన శ్వేత హనుమంతు నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు....

## గద్వాల పై ఓవర్ బ్రిడ్జి పై..
## మద్యం మత్తులో డివైడర్ ను ఢీకొట్టిన కారు....

- కారు వదిలి వెళ్లిన కారు యజమాని
- భారీగా ట్రాఫిక్ జాం
- ట్రాఫిక్ ను క్లియర్ చేసిన గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల  జోగులాంబ గద్వాల జిల్లా:
గద్వాల పై ఓవర్ బ్రిడ్జి పై కారు నడుపుతూ మద్యం మత్తులో ఉన్న యువకుడు బ్రిడ్జి పై డివైడర్ ను ఢీకొనడం జరిగింది. డివైడర్ ను ఢీకొన్న అనంతరం మద్యం మత్తులో కారు నడుపుతున్న వ్యక్తి కారును వదిలి పరారైనట్లు సమాచారం. ఇతడు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా సమాచారం. పై ఓవర్ బ్రిడ్జి పై ప్రమాదం జరగడంతో వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తోపాటు వారి సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేసి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేశారు.ద

## గద్వాల మార్కెట్ యార్డులో భారీగా గంజాయి పట్టివేత..!

6 కేజీల గంజాయి 6 లక్షల రూ. బహిరంగ మార్కెట్ విలువ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
ఇద్దరు పోలీసుల అదుపులో.. మరో వ్యక్తి పరార్ అయినట్లు సమాచారం..
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో భారీ మొత్తంలో గంజాయి లభ్యమైనట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుండగా.. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం.
పోలీసుల అదుపులోకి తీసుకున్న వ్యక్తులు ఇటిక్యాల మండలం శెనిగపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించినట్లు సమాచారం.
భారీ మొత్తంలో గంజాయి పట్టుబడటంతో.. గద్వాల పట్టణంలో గంజాయి విక్రయాలు, సరఫరాపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాపారం జరుగుతోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
పట్టణంలోని అనుమానాస్పద ప్రాంతాలు, ప్రధాన స్థావరాలపై పోలీసులు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్‌లో సమస్య మరింత విస్తరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
గంజాయి రహిత గద్వాల కోసం కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి లో మేడల్స్ సాధించిన గద్వాల క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలొ బంగారు పథకం సాధించిన రఘుపతి నాయుడు ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి సన్మానించారు.
జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అథ్లెటిక్స్ క్రీడాకారులు ఈ నెల మే 1౧ప్ర, రోజున హనుమకొండ జిల్లా కేంద్రం లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో గద్వాల జిల్లా కు చెందిన క్రీడాకారులు ఖ/16 విభాగంలో +శీశ్రీఏ ఎవఋశ్రీ (బంగారు పథకం) సాధించిన రఘుపతి నాయుడు ూ/శీ రంగస్వామి బండ్ల జ్యోతి గారు సన్మానం చేసి అభినందించారు. అథ్లెటిక్స్ లో జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి జిల్లాకు పేరు తేవాలని అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్పర్సన్ జయలక్ష్మి నర్సింహులు, ూాజూ చైర్మన్ ూావీ సుభాన్, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, బిలకంటి రామయ్య, మాజి ఎంపీటీసీ తిమ్మప్ప, ూజు సతీష్ కుమార్, గోవింద్, ఉప సర్పంచ్ జయన్న, వి నర్సింహులు, తిరుమలేష్, నర్సింహులు, లక్ష్మన్, మల్దకల్, పరుశరాముడు పాల్గొన్నారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు శ్యామల హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
ఈరోజు గద్వాల పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాల్లో జరిగిన పలు వివాహా వేడుకలకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.....
వీరి వెంట,నూర్ పాషా,వెంకటేష్ నాయుడు, రాముడు,రాజునాయుడు,యు.తిరుమలేష్,శ్రీరాములు, మోహన్ యాదవ్,గోవిందు,రాము, నరసింహులు,మద్దిలేటి, తిమ్మప్ప, లక్ష్మణ,వీరేష్,భాస్కర్, మహేందర్, ఆంజనేయులు,రవి,నరేష్,హరికృష్ణ , జయన్న,గోవిందు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు....



## రాష్ట్ర స్థాయి లో మేడల్స్ సాధించిన గద్వాల క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లా కు చెందిన అథ్లెటిక్స్ క్రీడాకారులు ఈ నెల మే 1౧ప్ర, రోజున హనుమకొండ జిల్లా కేంద్రం లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో గద్వాల జిల్లా కు చెందిన క్రీడాకారులు ఖ/16 విభాగంలో 1 గోల్డ్ మెడల్ఢ , 2. రఘుపతి నాయుడు శ్రీ ుతీఋష్ట్రశ్రీశీఅ–ూ నందు మరియు గోల్డ్, టి మనోజ్ సిల్వర్ మేడల్స్ సాధించారు. ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి సన్మానం చేసి అభినందించారు. అథ్లెటిక్స్ లో రాష్ట్ర, జాతీయ స్థాయి లో మెడల్స్ సాధించి జిల్లా కు పేరు తేవాలని అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీసన్న, జిల్లా ఉపాధ్యక్షుడు యం.వెంకట్రాములు, జాయింట్ సెక్రటరీ మం.నాగేష్ సెక్రటరీ సతీష్ కుమార్, అంజి ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల: జోగులాంబ గద్వాల జిల్లాలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి సోమవారం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా అధికారులు పర్యటన ఏర్పాట్లతో పాటు ూ×=-2026 నోటీసుల జారీ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణిని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం ప్రజావాణి కోసం జిల్లా కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లేఖలు

సీకే న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్
వనపర్తి: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లేఖలను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ఎల్ఎన్ మాధవి ఆధ్వర్యంలో 11వ వార్డు కౌన్సిలర్ జి.ఆర్. బ్రదర్స్ స్వాతి హరిబాబు లబ్ధిదారులకు పత్రాలను అందించారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు సొంత గృహ వసతి కల్పించే ప్రక్రియలో భాగంగా ప్రొసీడింగ్ లేఖలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు పరిధికి చెందిన పలువురు పాల్గొన్నారు




## వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో అధిక సంఖ్యలో పాల్గొన్న పోచమ్మ దేవాలయం



సి కె న్యూస్ ప్రతినిధి వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని పోచమ్మ దేవాలయం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం పోచమ్మ దేవాలయానికి ఈరోజు బుధవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ మొక్కుకోవడం జరిగింది తమ కోరికలను తీర్చిన తల్లికి మొక్కలు తీర్చేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు తల్లికి కోరికలను సమర్పించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది కొత్త కోరికలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కోరికలను కోరుకుంటూ భక్తులు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులను తమ భక్తి పరవశంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులను కోరికలు తీర్చుకునేవారు తీర్చుకుంటూ కోరుకునేవారు కోరుకుంటూ ఎంతో కోలాహాలంగా ఈరోజు బుధవారం సవ్యంగా జరిగింది ఇందుకు దేవాలయము కమిటీ వారు చాలా ఓపికతో ప్రజలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వర్షాభావం నుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి వర్షం కు భక్తులు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా కమిటీ సభ్యులు భక్తులకు ఎప్పటికప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పోచమ్మ తల్లి శ్రావణ మాస వేడుకలు చాలా ఉత్సాహంగా ఆనందంగా జరుపుకునేలా జాగ్రత్తలు తీసుకుంటున్న కమిటీ. నీ పోచమ్మ తల్లి దర్శనానికి వచ్చిన భక్తులు కమిటీ సభ్యులను కమిటీ చేసిన సౌకర్యాలకు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్ను..!

'విలేకరి' ముసుగులో ప్రభుత్వ భూములను కబ్జా!

సి కె న్యూస్ ప్రతినిధి పట్టా భూములను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములపై కొందరు కబ్జాదారులు కన్నేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మునగనూరు, ఇంజాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 44/1, 66లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదులు స్థానికుల నుంచి వస్తున్నాయి. కొందరు వ్యక్తులు 'విలేకరి' ముసుగులో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ మండల రెవెన్యూ అధికారులు స్పందించి, వివాదాస్పదంగా ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో చేపట్టినట్లు గుర్తించిన కొన్ని నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. అయితే ప్రభుత్వ భూమిలో నిర్మాణాలకు అనుమతులు ఎలా వచ్చాయి? సంబంధిత శాఖల నుంచి పర్మిషన్లు ఎవరు ఇచ్చారు? అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు ఎందుకు ముందుగా చర్యలు తీసుకోలేదనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.